క్లుప్తంగా

అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన

నల్లజర్ల: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో 6 పడకల అదనపు అత్యవసర వార్డుకు గురువారం సర్పంచ్ పల్లి జ్యోతి శంకుస్థాపన చేశారు. రూ.9.83 లక్షలతో ఈ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని పీహెచ్‌సీ వైద్యులు తెల్లం గంగాధరరావు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, నాయకులు అప్పారావు, వెంకటరత్నం, సుబ్బారావు, పీఆర్ ఏఈ వినోద్‌కుమార్, డాక్టరు సిరాజుద్దీన్, సీహెచ్‌ఓ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గెస్టు అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నిడదవోలు: పట్టణంలోని ఎస్వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్టు అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ రుద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటల లోపు దరఖాస్తులు అందించాలన్నారు. కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ అండ్ కామర్స్, కెమిస్ట్రీ, జువాలజీ, హిస్టరి సబ్జెక్టులు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పాటు పీహెచ్‌డీ, యూజీసీ నెట్, ఏపీ నెట్ అర్హతలతోపాటు అనుభవం కలిగిన అధ్యాపకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈనెల 6న డెమో తరగతులు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

నిడదవోలు రూరల్: తాడిమళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి పరకాల రాజేశ్వరరావు ఆర్థిక సహాయంతో కంప్యూటర్, ప్రింటర్ అందజేసినట్టు హెచ్‌ఎం వి.సూర్యనారాయణ శాస్త్రి గురువారం తెలిపారు. పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజేశ్వరరావును పలువురు నాయకులు అభినందించారు. ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల నాగేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నిడదవోలు రూరల్: ఖరీఫ్‌లో రైతులంతా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు విక్రయించి మద్దతు ధర పొందాలని శంకరాపురం సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు సూచించారు. శంకరాపురం సొసైటీ పరిధిలోని రావిమెట్ల, కంసాలిపాలెం, తిమ్మరాజుపాలెం గ్రామాల్లోని ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రామారావు గురువారం ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు పాటించాల్సిన పలు అంశాలపై సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముప్పిడి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు పడాల రంగారావు, సొసైటీ కార్యదర్శి పి.ప్రకాశరావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

దేవరపల్లి: ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల సంబంధించి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ ఎం.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నందున ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఎటువంటి సమస్యలు, సందేహాలు ఉన్నా కంట్రోల్ రూంలోని లక్ష్మీపురం మహిళా పోలీస్ తీగిరెడ్డి ప్రభావతి 9502805220 నంబర్‌కు, గౌరీపట్నం మహిళా పోలీస్ వేగిరాజు కృష్ణవేణిని 9912374723 నంబర్‌కు కాల్ చేసి చెప్పవచ్చని తెలిపారు.

రేపు ఓట్ల నమోదు కార్యక్రమం

కొవ్వూరు: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో నియోజకవర్గంలో అన్నీ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్టు నియోజక వర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బూత్‌లెవెల్ అధికారుల ఓట్ల నమోదు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

కౌన్సిలర్‌కు సతీ వియోగం

నిడదవోలు: పట్టణంలో 9వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ ఉసురుమర్తి జాన్‌బాబు సతీమణి ఉసురురుమర్తి నిర్మల(55) గురువారం ఉదయం గుండెపోటుతో మరణించారు. జాన్‌బాబు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు కలుసుకుని పరామర్శించారు. ఉసురుమర్తి నిర్మల భౌతికకాయానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ కార్యదర్శి గాజుల రంగారావు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కౌన్సిలర్లు తదితరులు పరామర్శించారు.

యునైటెడ్ పాస్టర్ల ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక

తాళ్లపూడి: క్రీస్తు ప్రేమను లోకానికి చాటి చెప్పడానికి సేవకులు ప్రధాన పాత్ర పోషించాలని తాళ్లపూడి మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు అపోస్తలుడు సీహెచ్ స్పర్జన్ బాబు పేర్కొన్నారు. తాళ్లపూడిలోని స్థానిక ప్రార్థనా మందిరంలో గురువారం మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక, సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు స్పర్జన్ బాబు, కండెల్లి నెహెమ్యా నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రెసిడెంట్‌గా కె.క్రిస్టఫర్, వైస్ ప్రెసిడెంట్లుగా ఎన్వీ శేఖర్, జీవరత్నం, ట్రెజరర్‌గా ఎం.రాజారావు, జాయింట్ ట్రెజరర్‌గా ఐ.ఎలిసా, సెక్రటరీగా కె.డేవిడ్ రాజు, జాయింట్ సెక్రటరీగా ఎస్.నాని జోసెఫ్, పీఆర్‌ఓగా జీవన ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రూత్ మేరీ ఎన్నికయ్యారు.

వరి కోతలు.. రైతుల ఆశలు

- మెట్టలో వరి కోతలు ప్రారంభం
- కొవ్వూరు డివిజన్‌లో 134 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 79 మిల్లుల ఏర్పాటు

దేవరపల్లి: మెట్టప్రాంతంలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమయ్యాయి. రైతులు పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. వారం రోజుల నుంచి వరిచేలు కోసి రోడ్లపై ఆరబెడుతున్నారు. ముందస్తు వెరటీ కోతకు రావడంతో యంత్రాలతో కోత కోసి పంటను ఒబ్బిడి చేస్తున్నారు. ప్రభుత్వం ముందుగా ఆర్‌బీకేలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు అందుబాటులో ఉంచింది. కోసిన పంటను రైతులు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని గిట్టుబాటు ధర పొందుతున్నారు. కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించేందుకు ఈ ఏడాది మైత్రి కమిటీలను ఏర్పాటు చేసింది. మండలస్థాయి అధికారులను కమిటీ సభ్యులుగా నియమించింది. మరొక పది రోజుల్లో కోతలు ఊపందుకుంటాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. వాతావరణ అనుకూలించడంతో కోతలు సకాలంలో పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. కొవ్వూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లో వరి కోతలు ప్రారంభించారు. ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలంలో కోతలు ప్రారంభంకావలసి ఉన్నాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గోనెసంచులు, సిబ్బందిని సిద్ధం చేశారు.

88.104 ఎకరాల్లో ఖరీఫ్ సాగు

2023-24 సార్వా సీజన్‌లో కొవ్వూరు డివిజన్‌లో 88,140 ఎకరాల్లో పంట సాగు చేశారు. 2,31,273 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకూ 730 ఎకరాల్లో వరి కోతలు పూర్తయినట్టు తెలిపారు. 79 మిల్లులను ఏర్పాటు చేశారు. చాగల్లు మండలానికి 22, దేవరపల్లికి 3, గోపాలపురానికి 2, కొవ్వూరుకు 5, నల్లజర్లకు 2, నిడదవోలుకు 19, పెరవలి 10, తాళ్లపూడి 10, ఉండ్రాజవరం మండలంలో 6 మిల్లులు ఏర్పాటు చేశారు.

134 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాల్లో 134 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్‌బీకేల వద్ద ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద తేమ శాతం, నూక శాతం నిర్ధారణ యంత్రాలను ఏర్పాటు చేశారు. గోపాలపురం మండలంలో 6, తాళ్లపూడి మండలంలో 13, కొవ్వూరు మండలంలో 15, దేవరపల్లి మండలంలో 15, నల్లజర్ల మండలంలో 15, చాగల్లు మండలంలో 16, పెరవలి మండలంలో 14, ఉండ్రాజవరంర మండలంలో 18, నిడదవోలు మండలంలో 22 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

15.74 లక్షల గోనె సంచులు సిద్ధం

డివిజన్‌లోని 134 ఆర్‌బీకేల వద్ద 15,74,587 గోనె సంచులను అధికారులు సిద్ధంగా ఉంచారు. గోపాలపురం మండలంలో 97,000, తాళ్లపూడి మండలంలో 1,74,750, కొవ్వూరు మండలంలో 1,93,200, దేవరపల్లి మండలంలో 1,41,776, నల్లజర్ల మండలంలో 1,46,000, చాగల్లు మండలంలో 2,36,764, పెరవలి మండలంలో 97,208, ఉండ్రాజవరం మండలంలో 2,48,039, నిడదవోలు మండలంలో 4,42,850 గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయి.



దేవరపల్లి మండలం త్యాజంపూడిలో యంత్రంతో కోస్తున్న వరి పంట



గౌరీపట్నంలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం



యర్నగూడెం ఆర్‌బీకేలో ఉన్న గోనె సంచులు

ధాన్యం కొనుగోలుకు అన్నీ సిద్ధం



2023 ఖరీఫ్‌లో పండించిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఈ ఏడాది ధాన్యం కొనుగోలుకు ఆర్‌బీకేల్లో ముందుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం. కొవ్వూరు డివిజన్‌లోని తొమ్మిది మండలాల్లో 134 కేంద్రాలను ఏర్పాటు చేశాం. మొదటి విడతగా 15,74,587 గోనె సంచులు సిద్ధం చేశాం. 79 మిల్లులు ఏర్పాటు చేసి, ఆర్‌బీకేల వద్ద సిబ్బందిని ఏర్పాటు చేశాం. ముందస్తు రకం ధాన్యం కోతలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 730 ఎకరాల్లో కోతలు జరిగాయి. నవంబరు 10 నుంచి కోతలు ముమ్మరంగా జరుగుతాయి.

– చంద్రశేఖర్, ఏడీఏ, కొవ్వూరు

పేదలకు ఆర్థిక సాయం



బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న మానవత సభ్యులు

నల్లజర్ల: మండల మానవత సంస్థ ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాలకు చెందిన అనారోగ్య బాధితులకు గురువారం రూ.22 వేలు ఆర్థిక సాయం అందించారు. ప్రమాదవశాత్తూ కాలు కోల్పోయిన తూర్పుచోడవరానికి చెందిన ఉప్పాడ నాగేశ్వరావుకు కృత్రిమ కాలు మార్చేందుకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఉన్న పెదముత్తి ఏసురత్నంకు రూ.4వేలు, పోతవరానికి చెందిన ఆలూరి వీరమణికి రూ.4వేలు, నల్లజర్లలో పక్షవాతానికి గురై మంచంపై ఉన్న షేక్ వహీనాకు రూ.4వేలు అందజేశారు. ఆయా గ్రామాల మానవత జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ కండెపు వెంకటసూర్యనారాయణ, మండల కమిటీ అధ్యక్షుడు ఐడీవీ అప్పారావు, భోగవల్లి వెంకటసుబ్బారావు, మద్దిపాటి ప్రసాద్, గుళ్ళపూడి వెంకటరత్నం, గుత్తికొండ వరప్రసాద్, రాజేంద్రప్రసాద్, ఆలీసాహెబ్, శ్రీరామచంద్రమూర్తి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతపై అవగాహన ర్యాలీ

నిడదవోలు రూరల్: విద్యుత్ ఆదాతో పాటు భద్రతపై కూడా వినియోగదారులు మరింత అవగాహన పెంచుకోవాలని నిడదవోలు విద్యుత్ శాఖ డీఈఈ పీవీబీ శ్రీధర్ సూచించారు. సూరాపురం గ్రామంలో గురువారం విద్యుత్ భద్రతపై అవగాహన కల్పిస్తూ విద్యుత్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈలు ఎస్.సత్యనారాయణ, ఎస్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం జగనన్నకే సాధ్యం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- శెట్టిపేట గ్రామంలో సురక్ష వైద్య శిబిరం

నిడదవోలు రూరల్: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని శెట్టిపేట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గురువారం ప్రారంభించారు. అనంతరం రోగులకు మెడికల్ కిట్లు, వృద్ధులకు కళ్లజోళ్లు ఆయన అందజేశారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను విజయవంతం చేసిన ఆరోగ్య, సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో 479 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జడ్డు శ్రీలక్ష్మి, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీటీసీ సభ్యుడు బయ్యే కృష్ణబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కురసాల నెహ్రూ, జడ్డు రాంబాబు, ఎంపీడీఓ పి.శామ్యూల్, కార్యదర్శి పి.లక్ష్మీనారాయణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఊశెట్టిపేటలో వృద్ధులకు మెడికల్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, నాయకులు

తక్కువ ధరలకే బాణసంచా విక్రయం

నిడదవోలు రూరల్: రైతులకు, వినియోగదారులకు డీసీఎంఎస్(డిస్టిక్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా తక్కువ ధరలకే బాణసంచా సామగ్రిని విక్రయిస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమ గోదావరి డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ వేండ్ర వెంకటస్వామి తెలిపారు. సమిశ్రగూడెంలో ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ దీపావళి బాణసంచా సామగ్రి దుకాణాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ డీసీఎంఎస్ ద్వారా ఆదాయం వచ్చే వ్యాపారాల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. సమిశ్రగూడెం, ఏలూరు, భీమవరంలో రూ.2 కోట్లు విలువ చేసే దీపావళి సామగ్రిని విక్రయించేందుకు ఈ ఏడాది చర్యలు తీసుకున్నామని చెప్పారు. రైతులకు ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఏలూరు. నిడదవోలు, భీమవరంలో జనరిక్ మందులను 80 శాతం రాయితీతో విక్రయిస్తున్నామన్నారు. ఈఏడాది నుంచి డీసీఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు డీసీఎంఎస్ మేనేజర్ పి.శ్రీనివాస్‌రాజు, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు దేశాబత్తుల నాగు, వడల అంబేద్కర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



సమిశ్రగూడెంలో బాణసంచా విక్రయాలను ప్రారంభిస్తున్న వెంకటస్వామి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత
- చాగల్లులో గడప గడపకూ మన ప్రభుత్వం

చాగల్లు: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని హోంశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. చాగల్లు గ్రామంలో సచివాలయం -2 పరిధిలో వార్డుల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి, ప్రజలు పొందిన లబ్ధిని తెలియజేశారు. అనంతరం ప్రజా సమస్యలపై ఆరా తీశారు. సీఎం జగన్‌మోహన్ గ్రామ వార్డు సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గండ్రోతు సురేంద్రకుమార్, వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, పార్టీ మండల గౌరవ అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఉపసర్పంచ్ మేకా రాజు, ముళ్లపూడి ఉదయ్‌భాస్కర్, ఎంపీటీసీ ఉన్నమట్ల విజయకుమారి, ఎస్‌కే పాషా, సచివాలయం కన్వీనర్ బొర్రా రజనీ ప్రసాద్, ఇంటి వీర్రాజు, వర్ధినేడి చినబాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



చాగల్లులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి తానేటి వనిత, నాయకులు

పాఠశాల, కళాశాల మంత్రి తనిఖీ

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్ద నిర్వహణ తీరు పరిశీలించారు. విద్యార్థులతో హోం మంత్రి కాసేపు ముచ్చటించారు.

ప్రజా సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట

ఉండ్రాజవరం: ప్రజా సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలో కె.సావరం గ్రామంలో రెండో రోజు పాలంగి సొసైటి అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, వైసీపీ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారుల వద్దకు వెళ్లి పథకాల అమలు తీరు వివరించారు. వారెదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు నందిగం భాస్కరరామయ్య, బసవా రామన్నరావు, మీసాల సురేష్, వగ్రే రమేష్(బాబి), ఉన్నమట్ల అయ్యప్ప, రామాయణం శ్రీనివాసు, సీతాల వీర్రాఘవులు, రాపాక రమాదేవి, పాలాటి శరత్ బాబు, పెరవలి ఎంపీపీ కాచెర్ల ప్రసాద్, దేవరపు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



కె.సావరంలో లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

ఇంటి ముంగిట్లో ప్రభుత్వ సేవలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పాలంగిలో నూతన భవనాలు ప్రారంభం

ఉండ్రాజవరం: రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు గ్రామాల్లోనే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకేలు) ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పాలంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో సుమారు రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.3 లక్షలతో నిర్మించిన బొక్క గంగిశెట్టి కళావేదికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆర్‌కేబీల ద్వారా రైతులకు సంబంధించిన అన్ని సేవలు వారి వద్దకే తీసుకువచ్చామన్నారు. పంచాయతీ ఆవరణలో కళావేదిక ఏర్పాటుపై బొక్క శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని పరిశీలించారు. దీనిపై రైతుకు అవగాహన కల్పించాలని పశువైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్క శ్రీనివాసు, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలిచేటి జానకీరామయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, ఎంపీడీవో జి.ఆర్‌కే రాజు, పాలంగి సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వర రావు, బొక్క శివకుమార్, పాలాటి శరత్, వాండ్రేవు సుందరరావు, కార్యదర్శి హసన్ జానీ పాల్గొన్నారు.



పాలంగిలో ఆర్బీకేని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు హసన్



క్రీడాకారుడు హసన్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం కె.కృష్ణకుమారి, ఉపాధ్యాయులు

నిడదవోలు: రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎస్‌కే హసన్ ఎంపికయ్యాడు. పట్టణంలోని ఎల్‌ఎల్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఎస్‌కే హసన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏలూరులో గత నెల 31న నిర్వహించిన డీఎస్ఎస్ స్విమ్మింగ్ పోటీలలో అండర్-17 విభాగంలో 100 మీటర్ల ఈత పోటీల్లో ప్రథమ స్థానం, 50 మీటర్ల ఈత పోటీల్లో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు అర్హత సాధించాడు. గత నెలలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్ పోటీల్లో హసన్ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గురువారం క్రీడాకారుడు హసన్‌తో పాటు కోచ్ పీడీ విజయదుర్గలను హైస్కూల్ హెచ్‌ఎం కె. కృష్ణకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాలల్లో సాధన సర్వే

- హాజరుకానున్న 1491 మంది విద్యార్థులు
- ఓఎంఆర్ షీట్లు అందజేత

నల్లజర్ల: విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు గుర్తించి భవిష్యత్తు కార్యాచరణ ఏర్పాటుకు నిర్వహించే అచీవ్‌మెంట్ సర్వే(సాధన సర్వే)కు ఏర్పాట్లు పూర్తయినట్టు ఎంఈఓ వై.సత్యనారాయణ, ఎంఈఓ-2 భగవతి తెలిపారు. మండలంలో 31 పాఠశాలల్లో(18 ప్రభుత్వ, 1 3ప్రైవేటు)1491 మంది విద్యార్థులు హాజరుకానున్నట్టు చెప్పారు. ఇందుకు గురువారం దూబచర్ల డైట్ కళాశాలలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల(డైట్‌విద్యార్థులు)కు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఓఎంఆర్ షీట్లు అందజేసారు. క్వశ్చన్ పేపర్లు మండల విద్యావనరుల కేంద్రంలో దాచిపెట్టామని శుక్రవారం 8.30కి వాటిని ఆయా పాఠశాలలకు అందిస్తామన్నారు. 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహిస్తుండగా మూడో తరగతి విద్యార్థులకు ఒక గంట, ఆరో తరగతి విద్యార్థులకు గంట 15 నిమిషాలు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు వారికి 1.30 గంటల సేపు సమయాన్ని కేటాయించారు. విద్యార్థులతోపాటు సంబంధిత ప్రధానోపాధ్యాయుడు, తెలుగు, ఇంగ్లిష్ ఉపాధ్యాయులు ఓఎంఆర్ షీట్ల ద్వారా తమ అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉంటుంది.



దూబచర్ల డైట్ కళాశాలలో మాట్లాడుతున్న ఎంఇఓ-2 భగవతి

సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

దేవరపల్లి: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున బూత్‌స్థాయి అధికారులు, వీఆర్వోలు సన్నద్ధం కావాలని దేవరపల్లి తహసీల్దార్ ఎం.రామకృష్ణ సూచించారు. స్థానిమ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బూత్ స్థాయి అధికారులు(బీఎల్‌ఓ), గ్రామ రెవెన్యూ అధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో తహసీల్దార్ ఎం. రామకృష్ణ మాట్లాడారు. వచ్చే ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచి బీఎల్‌ఓలు, వీర్వోలు పోలింగ్ బూత్‌లను పరిశీలించాలన్నారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ బూత్‌ల సమగ్ర నివేదిక పక్కాగా ఉండాలని, ఎప్పుడు ఏ సమాచారం అడిగినా చెప్పాలని ఆయన సూచించారు. పార్టీలకు అతీతంగా అధికారులు పనిచేయాలని కోరారు. ఈ నెల 4, 5 తేదీల్లో ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకూ బీఎల్‌ఓలు బూత్‌ల వద్ద ఉండాలన్నారు. మండలంలో 67 పోలింగ్ బూత్‌లు ఉన్నట్టు ఆయన చెప్పారు. ఈ సదస్సులో ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజు, ఇఓపీఆర్డీ ప్రభాకరరావు, బీఎల్‌ఓలు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



దేవరపల్లి సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణ

అవినీతి రహిత సమాజాన్ని స్థాపిద్దాం



దేవరపల్లిలో అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

దేవరపల్లి: అవినీతి రహిత సమాజాన్ని స్థాపించడానికి అందరూ సహకరించాలని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు గుంటూరు ప్రధాన కార్యాలయం విజిలెన్స్ చీఫ్ అధికారి ఇ.రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక బ్రాంచి మేనేజరు ఎ.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా గురువారం దేవరపల్లిలో విద్యార్థులు, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు రీజనల్ మేనేజరు రీజనల్ మేనేజరు ఎ.మల్లేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి, అవినీతి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. విద్యార్థులు, సిబ్బంది, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. విజిలెన్స్ అధికారులు ఇ. రాంబాబు, ఎన్.విజయ్‌కుమార్, బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లజర్ల: అవినీతి రహిత సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని దూబచర్ల యూనియన్ బ్యాంకు అధికారి వంశీధర్ విద్యార్థులకు వివరించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా దూబచర్ల సంఘమిత్రా స్కూలులో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవినీతికి స్వస్తి చెబుదాం-జాతి సేవకు అంకితమవుదాం అంటూ విద్యార్థులతో జాతీయ సమైఖ్యత ప్రతిజ్ఞ చేయించారు. స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గజవాహనంపై దుర్గాదేవి ఊరేగింపు

దేవరపల్లి: దసరా ఉత్సవాలు ముగియడంతో దేవరపల్లిలోని మూడు బొమ్మల సెంటర్లోని సౌభాగ్య దుర్గాంబికా అమ్మవారి ఆలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గాదేవి ఉత్సవ ప్రతిమను గురువారం గజవాహనంపై వైభవంగా ఊరేగించారు. నక్కపల్లి బ్యాంకు మేళం, గరగనృత్య ప్రదర్శన, కాళీకామాతల ప్రదర్శనలో అమ్మవారిని కోలాహలంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. అమ్మవారి ఉత్సవ ప్రతిమను గ్రామంలో ఊరేగించడానికి గ్రామానికి చెందిన తంగెళ్ల సుబ్రహమణ్యం, గంగాధర్, రవికుమార్ రూ.1.80 లక్షలు వేలంలో పాడుకున్నారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు, సర్పంచ్ కడిమి వీరకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.